# మనం






# నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం | 2 | నవంబర్ | 2025| పేజీ : 3


## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



సూర్యాపేట, నవంబర్ 01 (మనం ప్రతినిధి): పట్టణంలోని సీతారామ కన్వెన్షన్ హల్ లో శనివారం హై కోర్ట్ న్యాయవాది భరత్ రెడ్డి వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి వీరితోపాటు ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి పాల్గొన్నారు.




# ఓటరు జాబితా ప్రత్యేక సవరణ

## రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్

ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, ఈ ఆర్ ఓ లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షించారు. నియోజకవర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని, కేటగిరీ ఏ లో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ ఆ లో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ సి .లో 1987 నుంచి 2002 మద్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ లో 2002-2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు.



వివరాలు మెయిన్‌లో...

- సూర్యాపేట , మనం ప్రతినిధి

## రైతు బిడ్డగా ధాన్యం రాశిపోసిన ఎస్పీ




వివరాలు మెయిన్‌లో...

సూర్యాపేట రూరల్ పరిధిలోని టేకుమట్ల వద్ద ధాన్యం ఆరబెడుతున్న రైతుని పలకరించిన జిల్లా ఎస్పీ నరసింహ రైతుగా కుటుంభం అనుబంధం అనుభవం గుర్తు చేసుకున్నారు. టేకుమట్ల గ్రామం వద్ద జాతీయరహదారిపై బ్లాక్ స్పాట్స్ ను, రోడ్డు ప్రమాద స్థలాలు, భద్రత చర్యలను పరిశీలించడానికి వచ్చిన జిల్లా ఎస్పీ రైతులను పలకరించి వారితో ముచ్చటించి వారి ధాన్యాన్ని రాసి పోశారు.


# WANTED REPORTERS

మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

రెండు తెలుగు రాష్ట్రాల్లో తనకంటూ ఓ ప్రత్యేకతను సంతరించుకుని ప్రజల గొంతుకై కొనసాగుతున్న మనం తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు విలేకరులు కావలెను. స్థానిక సమస్యలపై అవగాహన కలిగి తెలుగు భాషపై పట్టున్నవారు సంప్రదించగలరు..

కావలసిన ప్రాంతాలు

: నల్గొండ జిల్లాలో :

నల్గొండ ఆర్సీ - నార్కెట్ పల్లి, చిట్యాల, కట్టంగూర్, నకిరేకల్, కేతేపల్లి, శాలి గౌరారం, తిప్పర్తి, కనగల్.

మిర్యాలగూడ ఆర్సీ - వేములపల్లి, దామరచర్ల, అడవి దేవులపల్లి, మాడ్గులపల్లి, నిడమనూరు, త్రిపురారం, అనుముల, తిరుమలగిరి, పెద్ద సూరారం.

దేవరకొండ ఆర్సీ - కొండమల్లేపల్లి, పీఏ పల్లి, గుండ్లపల్లి, చందంపేట, నీరుడు గొమ్ము, చింతపల్లి, గుర్రంపోడు, గుడిపల్లి.

మునుగోడు ఆర్సీ - చండూర్, గట్టుప్పల్, నాంపల్లి, మర్రిగూడ.

: యాదాద్రి భువనగిరి జిల్లా :

ఆత్మకూరు ఆర్సీ, భువనగిరి ఆర్సీ, బీబీనగర్ ఆర్సీ.

అడ్డగూడెం, చౌటుప్పల్, సంస్థాన్ నారాయణ్ పూర్, మోత్కూర్, ఆత్మకూర్, గుండ్లపల్లి, రాజాపేట.

## విలేకరులు కావలెను

సంప్రదించాల్సిన నెంబర్లు

93466 31006, 93912 85007

## రాష్ట్రఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శినకిరేకంటి మొగులయ్య జన్మదిన వేడుకలు



**రామన్నపేట,నవంబర్ 1 (మనం న్యూస్):** ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నకిరేకల్ నియోజకవర్గ బిజెపి పార్టీ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య(52)వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రామన్నపేట పట్టణ కేంద్రంలోని సుభాష్ సెంటర్ వద్ద, బిజెపి మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, నకిరేకంటి మొగులయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న,బిజెపి జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు దావునూరి వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శులు జంగిలి సత్యనారాయణ, బెజ్జంకి శివకుమార్, మండల ఉపాధ్యక్షులు బట్టే రమేష్ మండల కార్యదర్శులు గన్నేబోయిన మధు, బాత్క నరేష్, రేపాక లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన జంటను ఆశీర్వదించిన..గర్ధాసు విక్రమ్


**రామన్నపేట, నవంబర్ 01(మనం న్యూస్):** మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన పైళ్ల పద్మ - బుచ్చయ్య ల కుమారుని వివాహం బోగారం గ్రామంలోని సాయిరాం ఫంక్షన్ హాల్లో శనివారం జరిగిన వేడుకలో ఇంద్రపాల్ నగరం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, గర్దాస్ విక్రమ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పగడాల రవిశంకర్, గర్దాస్ వెంకటేశం, వడ్లకొండ కిరణ్, బోనగిరి మహేష్, మధు వెంకటేశం, సాయి, అజయ్, మత్స్యగిరి, పండిట్, ఎలిమినేటి నరేష్, మధు కిరణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## కరెంట్ షాక్ తో మృతి చెందిన మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

### అందించిన సుప్రజ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శిగ విజయ్

**మోటకొండూర్, నవంబర్ 1 (మనం న్యూస్):** ఇందిరమ్మ ఇంటి నిర్మాణ సమయం లో కరెంట్ షాక్ తో అకాల మరణం చెందిన నాంచారిపేట గ్రామ వాస్తవ్యులు మహమ్మద్ కరీం కుటుంబానికి మానవత్వం తో ముందుకు వచ్చి తక్షణమే 20 వేల ఆర్థిక సహాయం అందించిన సుప్రజ హాస్పిటల్ నాగోల్ మేనేజింగ్ డైరెక్టర్ృట. శిగ విజయ్ కుమార్ గౌడ్ . ఈ కార్యక్రమంలో పాల్గొన్న పైళ్ల సుధాకర్ రెడ్డి,ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ మదార్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సత్యనారాయణ శర్మ, శిగ అంజయ్య, మాజీ సర్పంచ్ కల్లూరి సత్యనారాయణ, గంధమల్ల గిరి, ముస్కు బాల్ రెడ్డి, గంధమల్ల లింగస్వామి, జగదీష్, రహీం, బురాన్, మదార్ తదితర గ్రామస్థులు పాల్గొన్నారు.



## ఏ.పిడి కి వినతి పత్రం అందజేసిన ఉపాధి హామీ మేట్లు



**నాగారం,నవంబర్ 01, మనం న్యూస్.:** ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న సీనియర్ మేట్ల పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని కోరుతూ ఏ.పిడి శిరీష కు వినతి పత్రం అందజేశారు.గత 18 నెలలుగా బిల్లులు రాక కుటుంబ పోషణ గడవడం కష్టంగా ఉందని అన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎం.గిరిబాబు, సిహెచ్.మల్లేష్,డి. కృష్ణ, రామ్మూర్తి,మహేష్,ఉమా తదితరులు ఉన్నారు.

## విశ్వజనని సేవా రత్న అవార్డు అందుకున్న జర్నలిస్ట్ తంగెళ్ళపల్లి లక్ష్మణ్

**కోదాడ, నవంబర్ 01(మనం న్యూస్):** హైదరాబాదులోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని విశ్వజనని ఫౌండేషన్ మూడవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల నలు మూలల నుండి వివిధ రంగాలలో స్వచ్ఛంద సేవలు అందించే వారిని గుర్తించి, విశ్వజనని ఫౌండేషన్ ఫౌండర్,చైర్మన్ బొగ్గారపు బ్రహ్మానందం అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా... కోదాడకు చెందిన సీనియర్ జర్నలిస్టు,సమాచార హక్కు సాధన సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు తంగెళ్ళపల్లి లక్ష్మణ్ విశ్వజనని సేవారత్న అవార్డును తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ భూపాల్ చేతుల మీదుగా అందుకున్నారు.అవార్డు అందుకున్న అనంతరం లక్ష్మణ్... మాట్లాడుతూ, సమాజంలో సేవలు చేసే వారిని గుర్తించి, అవార్డు రూపంలో ప్రోత్సహించడం వారి సేవలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రోత్సహకంగా ఉంటుందని, ఈ గుర్తింపు తమపై మరింత బాధ్యతను పెంచుతుందని అన్నారు. బొగ్గారపు బ్రహ్మానందం కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు సందర్భంగా లక్ష్మణ్ కు పలువురు నాయకులు, స్వచ్ఛంద సేవా సంస్థల సభ్యులు అభినందనలు తెలిపారు.



## గొప్ప మనసు చాటుకున్న వెంపటి గ్రామ యువకులు



**మృతుడి కుటుంబ సభ్యులకు రూ.30,000 రూపాయలు, క్వింట బియ్యం అందజేత**

**కుటుంబ సభ్యులకు పరామర్శ, చిన్నారులకు అండగా ఉంటామని భరోసా**

**మానవత్వంతో పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న వెంపటి**

**గ్రామ యువకులు**

**తుంగతుర్తి, నవంబర్ 1,(మనం న్యూస్):** మృతుడు వారితో కలిసి చదువుకోలేదు..కనీసం వారికి పరిచయం కూడా లేడు.. అయినా కూడా అతను మృతి చెందడంతో అనాథలుగా మిగిలిన అతని బిడ్డలకు అండగా నిలిచి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన బొజ్జ మహేష్ తీవ్ర అనారోగ్యం పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. గతంలో అతని భార్య కూడా అనారోగ్యంతో మృతి చెందింది.నిరుపేద కుటుంబానికి చెందిన వారికి రెక్కాడితే గాని డొక్కాడని దీనస్థితిలో ఉన్న కుటుంబం వారిది. దానికి తోడు ఇద్దరు చిన్నారులు. తల్లిదండ్రులు మృతి చెందడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ బిడ్డల దీనగాథను యువతకు విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలియజేసి ప్రతి ఒక్కరూ ఆర్థిక సహాయాన్ని అందజేయాలని విజ్ఞప్తి చేశారు. వెంటనే మానవత్వంతో స్పందించిన గ్రామ యువత అందరూ ఏకతాటి గా, ఐక్యమత్యం తో రూ.20000 వేలు అందించడంతోపాటు 2006- 7 పదవ తరగతి బ్యాచ్ యువకులు రూ .10000 వేల నగదు పోగు చేయగా కాలనీవాసులు క్వింట సన్న బియ్యం జమ చేసి శనివారం యువకులు, పెద్దలు కలిసి మృతుడి కుమారుడు కూతురు కు మొత్తం రూ.30000 వేల రూపాయల ఆర్థిక సహా శనివారం మృతుడి పిల్లలకు అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసి ఆదుకున్నందుకు మృతుడి తల్లిదండ్రులు కన్నీరు, మున్నీరై యువకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఏ ఆపద వచ్చినా వెంటనే స్పందించి సహాయ సహకారాలు అందిస్తున్నందుకు గ్రామ యువతకు, పెద్దలకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో కూరపాటి సోమేష్, కొండగట్టుకుల పరుశురాం, పుల్లూరు వెంకన్న, గుండ గాని శ్రీను, వెలమ మోహన్, నోముల మధుకర్, అబ్బ గాని మహేష్, కొండగడుపుల నాగయ్య, తప్పెట్ల ఎల్లయ్య,కొండగడుపుల వీరస్వామి, కొండగడుపుల ముత్తయ్య, రామచంద్రు, నాగయ్య, రాజయ్య,సుధాకర్,రాపాక అభినవ్, పుల్లూరు యాకమల్లు, తదితరులు ఉన్నారు.

## ఉపాధి హామీ అధికారులు పారదర్శకంగా పనిచేయాలి

### ఏ పిడి శిరీష

**నాగారం,నవంబర్ 01,మనం న్యూస్.:** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేసే ఫీల్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, అధికారులు పారదర్శకంగా పనిచేయాలని సూర్యాపేట అడిషనల్ పీడీ శిరీష అన్నారు.శనివారం మండల కేందంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్ అసిస్టెంట్లు సమన్వయంతో పని చేయాలని అన్నారు.దేశం లో పేదరిక నిర్మూలనకోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకంలో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సామాజిక తనిఖీలలో పలువురు ఫీల్ అసిస్టెంట్లు అవకతవకలకు పాల్పడినట్లు తేలడంతో ఆమె మండిపడ్డారు.రికార్డ్ లు సక్రమంగా లేకపోవడం బిల్లులు చెల్లింపులలో అక్రమాలకు పాల్పడిన ఫీల్ అసిస్టెంట్ లకు పంచాయతీ కార్యదర్శి జరిమానా విధించారు.పనిలో పురోగతి సాధించాక పోతే వేటు తప్పదు అని అన్నారు. క్యాటిల్ షెడ్ల నిర్మాణం చేపట్టక ముందే బిల్లులు మంజూరు చేసిన ఫీల్ అసిస్టెంట్లను రికవరీ చేయాలని ఆదేశించారు. గ్రామాలలో పరిశుద్ధంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.మొక్కల పెంపకాలలో తగు జాగ్రత్తలు తీసుకొని మొక్కల సంరక్షణకు కాపాలధారులను ఎంపిక చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ విజిలెన్స్ మేనేజర్ ఆశ, అంబుడ్స్ మెన్ లచ్చి రామ్ నాయక్,జూనియర్ క్వాలిటీ కంట్రోలర్ రామకృష్ణ, ఎంపీడీవో బీమ్ సింగ్,ఏ పి ఓ రవి,ఎస్ఆర్పి మన్నె సాయిలు,సామాజిక తనిఖీ సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు,ఫీల్ అసిస్టెంట్లు,తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలకు గ్యాస్ పొయ్యి సిలిండర్ ను అందించిన దాత

### దాతలను సన్మానించిన ఉపాధ్యాయులు



**పెన్ పహాడ్ నవంబర్ 01(మనం న్యూస్):** మండల పరిధిలోని దోసపహాడ్ ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన కారణం ధనమ్మ నరసయ్య జ్ఞాపకార్థం కర్ణం లక్ష్మీ గురవయ్యలు పాఠశాలకు మన ఊరు మనబడిగా భావించి మధ్యాహ్న భోజనం వంటకు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని పదివేల రూపాయలు విలువ గల రెండు గ్యాస్ పోయిలు,ఒక సిలిండర్ శనివారం దాతలుగా అందజేశారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పిండిగా నరసయ్య మాట్లాడుతూ పాఠశాలకు దాతలు చేయూతను అందించడం అభినందనీయం అన్నారు అనంతరం దాతలను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కరణం కరుణాకర్ లత, ప్రధాన ఉపాధ్యాయులు పిండిగ నరసయ్య,మామిడి వెంకన్న, ఆదర్శ కమిటీ చైర్మన్ పందిరి రేణుక వీరస్వామి, విజయ కుమారి, విప్లవ కుమార్, వై వెంకన్న,గ్రామస్తులు గద్దల నాగయ్య, దొంగరి నాగార్జున, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# దళిత సంఘాల ఆధ్వర్యంలో చలో హైదరాబాద్



**చిలుకూరు, నవంబర్ 1 (మనం న్యూస్):** మండలం నుంచి బయలుదేరిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల శ్రేణులు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయిపై జరిగిన దాడిని ఖండిస్తూ పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు నిరసన ర్యాలీ లో కార్యక్రమం లో భాగంగా శనివారం చిలుకూరు మండలం నుండి తరలి వెళ్ళినా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు, గవాయి పై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి, రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మల్లేపంగు సూరిబాబు మాదిగ, జిల్లా నాయకులు సిద్దెల శ్రీను మాదిగ, మైనారిటీ నాయకులు షేక్ మౌలానా, జిల్లా నాయకులు మేరిగా రామారావు,ముదిగొండ చిరంజీవి, మల్లేపంగు అశోక్, వడ్డేపల్లి వీరబాబు, కందుకూరి చిన వెంకటేశ్వర్లు, నాగుల్,నెమ్మది అశోక్ కందుకూరి వీరయ్య,మరియు తదితరులు పాల్గొన్నారు..

# రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన లారీ డ్రైవర్‌కు ఆర్థిక సహాయం



**పెన్ పహాడ్ నవంబర్ 01 (మనం న్యూస్):**రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన లారీ డ్రైవర్ కు తోటి డ్రైవర్లు, క్లీనర్లు యజమానుల సమూహ సభ్యులు ఆర్థిక సహాయం అందజేశారు వివరాలు ఇలాఉన్నాయి... మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామానికి చెందిన కొండ నాగరాజు లారీ డ్రైవర్ గా పనిచేస్తూ వృత్తిలో భాగంగా డ్రైవింగ్ చేస్తుండగా ఇటీవల కోదాడ మేళ్లచెరువు ఫ్లైఓవర్ దగ్గర జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మంచానికే పరిమితం కావడంతో ఈ విషయం తెలిసిన నవ తెలంగాణ అండ్ ఆంధ్ర రథసేన డ్రైవర్లు, క్లీనర్లు అండ్ ఓనర్స్ సమూహం సభ్యులు స్పందించి తమవంతుగా రూ. 30వేల 617 లను శనివారం గ్రామానికి నాగరాజును పరామర్శించి చేయూతగా అందజేసి తమమానవత్వాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా పలువురు డ్రైవర్లు మాట్లాడుతూ తోటి సభ్యులు ఎవరైనా కష్టాల్లో ఉంటే మా వంతుగా ఏదో ఒక విధంగా సహాయ సహకారాలు అందిస్తుంటామని పేర్కొన్నారు డ్రైవర్ నాగరాజు మాట్లాడుతూ తన పరిస్థితి అర్థం చేసుకొని ఆర్థికంగా సహకరించిన గ్రూప్ అధ్యక్షుడు కొండ బాబు, సూర్యాపేట జిల్లా ఇన్చార్జి జటంగి లింగయ్య, కమిటీ మెంబర్లు మేకల నరేష్, రామకృష్ణ, లింగరాజు, ఎస్కే బాబు, మల్లికార్జున్, సతీష్, శ్రీను,ఆంజనేయులు, మహేష్, నరేష్, సైదులు లకు తోటి డ్రైవర్లు, క్లీనర్లు, ఓనర్లకు కృతజ్ఞతలు తెలిపారు. సమూహ సభ్యులను పలువురు అభినందించారు.

# ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



**తుంగతుర్తి నవంబర్ 01 (మనం న్యూస్)** ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల సద్వినియోగం చేసుకోవాలని సాంస్కృతి ప్రచార సభ్యులు పాలకుర్తి శ్రీకాంత్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల అధికారి ఆదేశాల మేరకు మద్దిరాల మండల కేంద్రంలో వర్ష కాలంలో వచ్చే సీజన్ వ్యాధుల పట్ల గ్రామాలలో ప్రజలు అందరూ ఈగలు దోమల తో రోగాల బారిన పడే ప్రమాదం పొంచి ఉన్నదున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సాంస్కృతి ప్రచారని జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్ అన్నారు.శనివారం మండల కేంద్రం లో తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కళాజాత ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు కళారూపాల ద్వారా కలప్రదర్శన చేసి మద్దిరాల మండలం లోని అన్ని గ్రామలలో అవగాహన కార్యక్రమలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు ప్రతి ఒక్కరు వ్యక్తి గత శుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత ను పాటించాలని కోరారు గ్రామాలలో వీధుల వెంట చెత్త చెదారం లేకుండా మురుగు నీరు నిల్వ లేకుండా ఎప్పటికి కప్పుడు శుభ్రపర్చుకోవాలని కోరారు ఈ సీజన్ లో డెంగ్యూ మలేరియా టైఫాడ్ చికెన్ గున్యా వంటి జబ్బుల బరినుంచి కాపాడుకోవాలని సూచించారు ఈ కార్యక్రమం లో తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్, టీమ్ లీడర్ పల్లెల లక్ష్మణ్, కళకారులు, పల్లెల రాము, గంట బిక్షపతి, గడ్డం ఉదయ్, మాగి శంకర్, పాక ఉపేందర్, కుందమల్ల నాగలక్ష్మి, మద్దిరాల మంజుల, సిరిపంగి రాధా, ములకలపల్లి మల్లమ్మ గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి :సోమపంగు రాధాకృష్ణ



**అనంతగిరి నవంబర్ 01 (మనం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని కార్మిక వర్గం ఐక్య ఉద్యమాల ద్వారా మాత్రమే తమ హక్కులు సాధించుకోవచ్చని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు సోమపంగు రాధాకృష్ణ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ లు అన్నారు. అనంతగిరి మండలంలో సిఐటియు మండల మహాసభ భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు నూకల కృష్ణయ్య అధ్యక్షతన శనివారం నిర్వహించారు . ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, లేని పక్షం లో కార్మికులు పోరాటాల ద్వారా వాటిని సాధించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ పెట్టుబడిదారులకు లాభపడేలా తీసుకొచ్చిన లేబర్ కోడ్లను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి గుండు సురేష్, మండల అధ్యక్షుడు డేగ హనుమంతు, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి మాదాసు సంగయ్య, గురవయ్య, కందుల ప్రకాష్ వంగాల ఉపేందర్ రావ్ గవిని రామకృష్ణ మాదాసు శీను, రవి సుధాకర్ వెంకన్న శ్రీను ప్రభాకర్ సురేష్ గొబ్బి హుస్సేన్ గోవిందు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టాన్ని పరిశీలించిన అధికారులు

**పాలకీడు ( నవంబర్ 01 మనం న్యూస్:** మండలంలో ఇటీవల కురిసిన ముంత తుఫాన్ కి దెబ్బతిన్న వరి, పత్తి తదితర పంట పొలాలను శనివారం పరిశీలించిన మండల ప్రత్యేక అధికారి శంకర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2253 మంది రైతులకు సంబంధించిన5524 ఎకరాల వరి పంట,95 ఎకరాల పత్తి పంట దెబ్బతిన్నట్టు తెలిపారు. ఇట్టి రైతులతో మాట్లాడి పంట నష్టం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని కేజీబీవీ స్కూల్లో మధ్యాహ్న భోజనం, అంగన్వాడి స్కూల్ ని పరిశీలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి లక్ష్మి , ఏ ఈ ఓ కేజీబీవీ.స్కూల్ ఎస్ఓ సుజాత, శ్రీకాంత్, రైతులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఐకెపి కేంద్రాల్లో ధాన్యం తెచ్చి గిట్టుబాటు ధర పొందాలి

**సూర్యాపేట నవంబర్ 01 (మనం ప్రతినిధి)** ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శనివారం చివ్వేంల మండలంలోని తిమ్మాపురం, మోదింపురం గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కోనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ₹కొప్పుల వేణారెడ్డిప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, తిమ్మాపురం, మోదింపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చక్రు నాయక్, లలిత్,మధుసూదన్ రెడ్డి, వెంకన్న,మస్తాన్,చిన్న వీరయ్య, నాగు నాయక్, సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# దాతల సహకారంతో కాల్షియం పంపిణీ

**చిలుకూరు, నవంబర్ 1 (మనం న్యూస్):** పశువైద్యశాలలో సురేష్ పౌల్ట్రీస్ బాలాజీ నగర్ వారి ఆర్థిక సహకారంతో తక్కువ ధరకే నాణ్యమైన కాల్షియం పాడి రైతులకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరావు ప్రారంభించి ....మాట్లాడుతూ... ఈ క్యాల్షియం నిరంతరం పశు వైద్యశాలలో అందుబాటులో ఉంటుంది కాబట్టి పాడి రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాం. లీటర్ కాల్షియం 100 రూపాయలకే ఇప్పిస్తున్న దాతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ సహాయ సంచాలకులు డాక్టర్ బి వెంకన్న గారు, హుజూర్నగర్ మండల పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరెడ్డి , గ్రామ రైతులు, సిబ్బంది పాల్గొన్నారు



# కార్తీక ఏకాదశి సందర్భంగా అన్నదానం



**చింతలపాలెం నవంబర్ 1 ( మనం న్యూస్):** మండల పరిధిలోని దొండపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దేవాలయంలో కార్తీకమాస ఏకాదశి సందర్భంగా ఈరోజు దేవాలయంలో స్వామివారిని అలంకరించి రథముపై గుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి ఆ తదుపరి ఏకాదశి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఆలయ చైర్మన్ చింతకుంట శాంతారెడ్డి, వైస్ చైర్మన్ బరిగేల నరసింహారావు ఆధ్వర్యంలో మరియు సింగల్ విండో మాజీ చైర్మన్ కొండా వీరారెడ్డి, రామాలయం కమిటీ సభ్యులు మరియు మాజీ చైర్మన్లు కమిటీ సభ్యులు పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఆలయ పూజారి పరంకుశం నర్సింహాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ఆటపాటలతో స్వామివారి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు